# సహకార సంక్షేమ సమితి
# SAHAKARA SAMKSHEMA SAMITHI (Regd.)
# सहकार धर्म प्रचार, सेवा संस्थ

**'Sahakara Nilayam'**, 8-6-363/87/14P, Manikanta Colony, Old Bowenpally,
Secunderabad - 500 011. TS. e-mail: coop.welfarecouncil@gmail.com Cell: 92485 91934


To,

Date: 28.10.2019

**శ్రీ కొండూరు రవీందర్ రావు గారికి,**

Chairman - Committee on Strengthening of CCS
President - TS Apex Coop. Bank

**విషయం: డిసిసిబిలు రాష్ట్ర సహకార బ్యాంక్‌లో విలీనము – సహకార పరపతి విధానము ఆత్మహత్య సదృశ్యము – ఆ ఆలోచనకు తిరస్కరించాలని సహకార సంక్షేమ సమితి వినతి.**

## డిసిసిబిలు రాష్ట్ర సహకార బ్యాంకులో విలీనము: సహకార పరపతి విధానము ఆత్మహత్య ప్రక్రియ

ఇటీవల తెలంగాణ రాష్ట్రములో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు రాష్ట్ర సహకార బ్యాంకులో విలీనము అవుతున్నాయని మీడియాలో ప్రచారము జరుగుతున్న నేపథ్యంలో, ప్రత్యేకంగా పై అంశముపై ఈ క్రింది అంశాలను తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

బ్యాంకింగ్ సెక్టార్‌పై ప్రొఫెసర్ నర్సింహ్మము గారు యిచ్చిన సూచనలు తప్పుడుగా అన్వయించి సహకార బ్యాంకులను ఆ పరిధిలోకి తేవడము వలన ప్రైవేట్, పబ్లిక్ బ్యాంకులకు వర్తించే రెగ్యులేటరీలను సహకార బ్యాంకులకు వర్తించడము వలన పరిస్థితి ఏర్పడుచున్నది.

1) నర్సింహ్మము గారు తాను కమర్షియల్, ప్రైవేట్ బ్యాంకులను మాత్రమే పరిశీలించి సూచనలిస్తున్నానని పేర్కొన్నారు. సూచన నెం. 6.6 ద్వారా ప్రత్యేక తరహా బ్యాంకుల స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి NPA లను సరళీకరించాలన్నారు.

2) V.V. వ్యాస్ నాయకత్వంలోని కమిటి అన్ రూరల్ క్రెడిట్ కూడా సహకార సంస్థల స్వభావాన్ని, లక్షణాలను పరిరక్షిస్తూ బ్యాంకింగ్ రెగ్యులన్స్‌ను సవరిస్తు సహకార బ్యాంకులకు అన్వయించాలని కోరారు.

పై ఇద్దరి సూచనలు పరిగణనలోకి తీసుకోకుండా ప్రైవేట్, పబ్లిక్ సెక్టార్‌లకు వర్తించే రెగ్యులెటరీ ఆదేశాలను సహకార బ్యాంకులకు అన్వయించడము వలన ఈ పరిస్థితి ఏర్పడింది.

భారత సహకార ఉద్యమము కూడా ఈ పరిస్థితులను గమనిస్తూ ఉంది. ఈ రెగ్యులేటరీ చర్యల వలన, పరోక్షంగా ప్రైవేటు బ్యాంకులు భారత గ్రామీణ వ్యవస్థలో కాలుమోపడానికి సహకరిస్తున్నాయని కూడా భారత సహకార ఉద్యమము గమనిస్తున్నది.

**డిసిసిబిలు రాష్ట్ర సహకార బ్యాంకులో విలీనం అంశము:**

జిల్లా సహకార బ్యాంకులు రాష్ట్ర సహకార బ్యాంకులో విలీనము అనే అంశము సహకార మూలసూత్రాలకు భిన్నమైనది. అవగాహన లోపముతో ఈ అంశము ముందుకు వచ్చింది.

– సహకార రంగము ఒక ఆర్థిక విధానము, ప్రైవేటు ఆర్థిక విధానము లాగా.

*Contd...2*

- ప్రాథమిక సహకార సంఘాలు ఆర్థిక విధానములోని మైక్రో అంశాలను తీరుస్తాయి. కాగా ప్రాథమిక సంఘాల ఫెడరేషన్ మాక్రో అంశాలను తీరుస్తాయి. ఈ మైక్రో, మాక్రో అంశాలను సహకార ఆర్థిక విధానము తీరుస్తుంది. కాబట్టే, సహకార రంగము భారతదేశము అనుసరిస్తున్న మిశ్రమ ఆర్థిక విధానములో ఒక భాగస్వామి అయింది. UNO స్థిరమైన ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు నిర్దేశించి, సహకార వ్యవస్థ ద్వారా సాధించాలని అన్ని దేశాలకు పిలుపునిచ్చింది.

- సహకార ఏడు సూత్రాలలో 3 సూత్రాలు సహకార సంఘము మానవుల (వ్యక్తుల) కలయిక ద్వారా ఏర్పడి, ప్రజాస్వామిక నిర్వహణలో ఉండు స్వతంత్ర సంస్థలుగా నిర్ధారిస్తున్నాయి.

- మిగతా నాలుగు సూత్రాలు, అనగా సభ్యుని ఆర్థిక భాగస్వామ్యము, సహకార సంస్థల మధ్య సహకారము సూత్రాలు సహకార సంఘాలు ప్రత్యేక వ్యాపార సంస్థలుగా నిర్ధారిస్తూ, సహకార ఆర్థిక విధాన లక్షణాలు ఆపాదించబడినాయి. సమాజాభివృద్ధికి శ్రద్ధ వహించడము, సభ్యులకు, పాలక వర్గాలకు, ఉద్యోగ వర్గానికి నిరంతరము సహకార భావన, అన్వయింపులపై శిక్షణ కల్గించడము ద్వారా, సహకార ఆర్థిక విధానము  సమాజాభివృద్ధి నిర్దేశించిన ఆర్థిక విధానమని గుర్తింపు తెచ్చినవి ఈ సహకార సూత్రాలు.

సహకార వ్యాపార క్షేత్రాలను పరోక్ష మద్దతులో ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్న ప్రైవేటు రంగము, సహకార రంగము భేదాలను పరిశీలిస్తే సహకార భావన మరింత అవగాహన కలుగుతుంది.

**Difference between private sector and cooperative sector.**

| Private Sector | Cooperative Sector |
|---|---|
| 1. Association of Capital. | 1. Association of Users. |
| 2. Share Capital is an investment from the income of an individual (Investor). | 2. Share Capital is the portion set aside from the User (member) necessities, not an investment from the income of the member. |
| 3. Investor's economy. | 3. User's economy. |
| 4. Joint stock Company form of business is the main tool. | 4. Federation of Primary Cooperatives is the main tool and it is a backbone. |
| 5. Regulated by Companies Act and Partnership Act. | 5. Regulated by the Cooperatives Acts. |
| 6. Profit distribution according to their share capital ratio. | 6. Surplus distribution; it is patronage dividend. |
| 7. Control vests in accordance with the size of the share holding. | 7. Control vests in the members equally and democratically controlled. |
| 8. Centralizes the 'Production', 'Marketing' and the 'Wealth'. | 8. Decentralizes the 'Production', 'Marketing' and the 'Wealth'. |
| 9. Exploitation is its' nature. | 9. Principle action is to eliminate the exploitation. |
| 10. Economic rights of the people are suppressed. | 10. Promotes the economic rights of the people. |
| 11. Curtails the peoples economic democracy. | 11. Seeks to establish the economic democracy. |
| 12. The fittest only survives. | 12. Makes all the user members economically self-reliant. |

పై అంశాల ఆధారంగా సహకార వ్యవస్థకు ఫెడరేషన్ వ్యవస్థ కీలక వ్యవస్థ. ఈ వ్యవస్థ ద్వారానే పోటీని యివ్వగలదు. ఈ వ్యవస్థ ద్వారానే లాభాలు ఆర్జించగలదు. సభ్యుని చురుకుగా పాల్గొనడము, సభ్యుని ప్రజాతంత్ర నిర్వహణ యీ వ్యవస్థకు మూలాధారము.

కాగా, డిసిసిబిలు రాష్ట్ర సహకార బ్యాంకులలో విలీనము అనగా సభ్యుని చొరవకు, నిర్వహణకు దూరంగా నెట్టివేయడముగా మారుతుంది. ఇప్పుడు మండలానికి ఒక ప్రాథమిక సహకార సంఘముగా ఏర్పరిచి సభ్యునికి సంఘాన్ని దూరంగా నెట్టివేయడము ద్వారా 65% నుండి 14–15% వరకు వారికి సేవలు కుదించబడి ప్రాథమిక సంఘాలు ఎలా కునారిల్లుతున్నాయో అదేవిధంగా రేపు సంఘాలకు రాష్ట్ర సహకార బ్యాంకు దూరము పెరిగి, ఇప్పుడిస్తున్న 14–15% కూడా అందుబాటులోకి రాదు. మొత్తము సహకార పరపతి వ్యవస్థ తెలంగాణలో కుప్పకూలుతుంది. ఈ విలీనము చర్య సహకార పరపతి విధానమును తెలంగాణలో ఆత్మహత్య ప్రక్రియగా పేర్కొనవచ్చు.

**కేరళ, తెలంగాణ రాష్ట్రాల DCCBs మరియు SCB ల విశ్లేషణ:**

గత సంవత్సరము కేరళ రాష్ట్ర ప్రభుత్వము DCCBలు మరియు SCB లను కలిపి కేరళ సహకార బ్యాంక్‌గా మార్చారు. దీనిని 'కేరళ బ్యాంక్' గా వ్యవహార నామము నిర్ధారించారు. ఇది సహకారముల సూత్రాలకు విరుద్ధము అయినా సానుకూల అంశాలు ఏమంటే ప్రాథమిక సహకార సంఘాలు (PACS) మరియు వాటి సమాఖ్యలు DCCB లు ఆర్థికంగా పటిష్టంగా ఉన్నాయి. రాష్ట్ర సహకార బ్యాంక్ మాత్రము ఆర్థికంగా బలహీనంగా ఉంది. పై అంతస్తులో బలహీన బ్యాంక్‌ను జిల్లాబ్యాంక్‌లు తమలో కలుపుకుని కొత్త బ్యాంక్ 'కేరళ బ్యాంక్'గా అవతరించింది. వారు పక్కగా ఆశిస్తున్నారు, ప్రకటిస్తున్నారు, ఏమంటే అదనంగా 60,000 కోట్ల డిపాజిట్లు సమీకరిస్తామని.


ఇక్కడ ప్రజాతంత్ర నిర్వహణ బలహీనపడుతుంది. ప్రాథమిక సంఘాలకు దూరంగా నెట్టివేయబడడము వలన, వాటి చురుకైన నిర్వహణ దెబ్బతింటుంది. క్రమానుగతంగా అవి బలహీనపడుతుంది.

ఈ క్రింది పట్టిక గ్రాఫ్ కేరళ, తెలంగాణ రాష్ట్రాల DCCBలు మరియు SCB ఆర్థిక పరిస్థితిని తెలియచేస్తున్నాయి.

**Analysis of DCCBs and SCB of Kerala & Telangana States**

| | Kerala DCCBs 2016-17 | Telangana DCCBs 2016-17 | Kerala SCB 2016-17 | Telangana SCB 2016-17 |
|---|---|---|---|---|
| Share Capital | 112234 | 52268 | 67874 | 12048 |
| Reserves | 190563 | 49789 | 8617 | 43247 |
| Deposites | 5280555 | 384633 | 667357 | 342438 |
| Total (own funds) | 5583352 | 486690 | 743848 | 397733 |
| Borrowings | 395006 | 364746 | 252752 | 320204 |
| % Borrowings To Own funds | 7.08 | 75 | 34 | 81 |
| Audit Classification | | | ' B ' | ' A ' |

*Contd...4*




**Kerala Dist. Coop. Central Bank economical Data.**

| Sl. No. | Accounts | 2015-16 | 2016-17 | 2017-18 |
|---|---|---|---|---|
| | | | | |
| 1 | Members | 39126 | 83812 | 95130 |
| 2 | Share Capital | 93552 | 112234 | 138963 |
| 3 | Reserves | 224047 | 190563 | 235307 |
| 4 | Deposits | 4777093 | 5280555 | 6725500 |
| 5 | Borrowings | 240978 | 395006 | 433326 |
| 6 | Investments | 2087243 | 2267875 | 2586917 |
| 7 | Advances | 2828403 | 2803035 | 2612034 |
| 8 | Oustandings | 2697178 | 3111620 | 3555970 |
| 9 | NPAs | 198258.3 | 204023.8 | 203667.5 |

**Telangana Dist. Coop. Central Banks economical Data.**

| Sl. No. | Accounts | 2015-16 | 2016-17 | 2017-18 |
|---|---|---|---|---|
| | | | | |
| 1 | Members | 128942 | 55793 | 72176 |
| 2 | Share Capital | 44791 | 52268 | 57815 |
| 3 | Reserves | 52764 | 49789 | 44791 |
| 4 | Deposits | 282433 | 384633 | 410650 |
| 5 | Borrowings | 274939 | 364633 | 401669 |
| 6 | Investments | 183101 | 235520 | 213236 |
| 7 | Advances | 591572 | 902840 | 787838 |
| 8 | Oustandings | 393785 | 514738 | 583735 |
| 9 | NPAs | 16567.97 | 30025.32 | 32762.34 |

**Kerala State Coop. Bank Economic data**

| Sl. No. | Accounts | 2015-16 | 2016-17 | 2017-18 |
|---|---|---|---|---|
| | | | | |
| 1 | Members | 15 | 15 | 15 |
| 2 | Share Capital | 67874 | 67874 | 67874 |
| 3 | Reserves | 7656 | 8617 | 12077 |
| 4 | Deposits | 611284 | 667357 | 800597 |
| 5 | Borrowings | 141181 | 252752 | 323802 |
| 6 | Investments | 424614 | 190802 | 2586917 |
| 7 | Advances | 264415 | 436620 | 390185 |
| 8 | Oustandings | 149232 | 462218 | 556102 |
| 9 | NPAs% | NA | 2.52 | 1.55 |
| 10 | CRAR | 13.71 | 16.88 | NA |
| 11 | % of Overdues | 0 | 4.18 | 9.76 |
| 12 | Audit | B' | B' | A' |

**Telangana State Coop. BankEconomic data**


| Sl. No. | Accounts | 2015-16 | 2016-17 | 2017-18 |
|---|---|---|---|---|
| | | | | |
| 1 | Members | 9 | 9 | 10 |
| 2 | Share Capital | 10927 | 12048 | 14410 |
| 3 | Reserves | 47248 | 43247 | 46600 |
| 4 | Deposits | 325241 | 342438 | 385125 |
| 5 | Borrowings | 305537 | 320204 | 338892 |
| 6 | Investments | 281534 | 149261 | 241966 |
| 7 | Advances | 408545 | 426991 | 604406 |
| 8 | Oustandings | 408028 | 445800 | 519574 |
| 9 | NPAs% | 0.39 | 0 | 0 |
| 10 | CRAR | 10.56 | 10.55 | 10.49 |
| 11 | % of Overdues | 2 | 0.21 | 0.2 |
| 12 | Audit | A' | A' | A' |


*Contd...5*

- కేరళ DCCB లు స్వంత నిధులు 93% కలిగి, 7.08% మాత్రమే రుణాలు కలిగిఉన్నాయి.
- కేరళ SCB స్వంతనిధులు 66% కలిగి 34% రుణాలు కలిగి ఉన్నది. ఆడిట్ 'బి' గ్రేడ్ లో ఉంది.
- తెలంగాణ DCCB లు స్వంతనిధులు 25% కలిగి, 75% రుణాలు కలిగి ఉన్నాయి.
- తెలంగాణ SCB స్వంతనిధులు 19% కలిగి 81% రుణాలు కలిగి ఉంది. ఆడిట్ 'ఎ' గ్రేడ్‌లో ఉంది.

**Kerala and Telangana States DCCBs Comparison for 2015-16**

| | Kerala | Telangana | | Kerala | Telangana |
|---|---|---|---|---|---|
| **Share Capital** | 93552 | 44791 | Investments | 2087243 | 183101 |
| **Reserves** | 2240472 | 52764 | Advances | 2828403 | 591572 |
| **Deposites** | 4777093 | 282433 | Outstandings | 2697178 | 393785 |
| **Borrowings** | 240978 | 274939 | NPAs | 198258.27 | 16567.97 |









*Contd...6*

**Kerala and Telangana States DCCBs Comparison for 2016-17**


| | Kerala | Telangana | | Kerala | Telangana |
|---|---|---|---|---|---|
| **Share Capital** | 112234 | 52268 | Investments | 2267875 | 235520 |
| **Reserves** | 190563 | 49789 | Advances | 2803035 | 902840 |
| **Deposites** | 5280555 | 384633 | Outstandings | 3111620 | 514738 |
| **Borrowings** | 395006 | 364746 | NPAs | 204023.76 | 30025.32 |




**Kerala and Telangana States DCCBs Comparison for 2017-18**

| | Kerala | Telangana | | Kerala | Telangana |
|---|---|---|---|---|---|
| **Share Capital** | 138963 | 57815 | Investments | 2586917 | 213236 |
| **Reserves** | 235307 | 44791 | Advances | 2612034 | 787838 |
| **Deposites** | 6725500 | 410650 | Outstandings | 3555970 | 583735 |
| **Borrowings** | 433326 | 401669 | NPAs | 203667.52 | 32762.34 |









*Contd...8*

## State Cooperative Banks analysis of Kerala and Telangana States for the year 2015-16


| | Kerala | Telangana | | Kerala | Telangana |
|---|---|---|---|---|---|
| **Share Capital** | 67874 | 10927 | Investments | 424614 | 281534 |
| **Reserves** | 7656 | 47248 | Advances | 264415 | 408545 |
| **Deposits** | 611284 | 325241 | Outstandings | 149232 | 408028 |
| **Borrowings** | 141181 | 305537 | | | |




## State Cooperative Banks analysis of Kerala and Telangana States for the year 2016-17

| | Kerala | Telangana | | Kerala | Telangana |
|---|---|---|---|---|---|
| **Share Capital** | 67874 | 12048 | Investment | 190802 | 149261 |
| **Reserves** | 8617 | 43247 | Advances | 436620 | 426991 |
| **Deposites** | 667357 | 34247 | Outstandings | 462218 | 445800 |
| **Borrowings** | 252752 | 320204 | | | |









Contd...10

**State Cooperative Banks analysis of Kerala and Telangana States for the year 2017-18**

| | Kerala | Telangana | | Kerala | Telangana |
|---|---|---|---|---|---|
| **Share Capital** | 67874 | 14410 | Investments | 572932 | 241966 |
| **Reserves** | 12077 | 46600 | Advances | 390185 | 604406 |
| **Deposits** | 800597 | 385125 | Outstandings | 556102 | 519574 |
| **Barrowings** | 323802 | 338892 | | | |




*Contd...11*

## వివరణాత్మక విశ్లేషణ

పై విశ్లేషణ ప్రకారము కేరళ రాష్ట్రంలో పునాది రాళ్ళు అయిన PACS మరియు DCCB లు ఆర్థికంగా పటిష్టంగా ఉన్నాయి. రాష్ట్ర సహకార బ్యాంక్ మాత్రము ఆర్థికంగా బలహీనంగా ఉంది. కాని తెలంగాణలో PACS మరియు DCCB లు ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి. స్వంత నిధులు లేవు. NABARD రుణాలపైనా ఆధారపడుతున్నాయి. జిల్లా బ్యాంక్‌లను రాష్ట్ర బ్యాంక్‌లో విలీనము చేస్తే 'A' గ్రేడ్ లో ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకు 9 జిల్లా బ్యాంకుల నెగటివ్ ఆర్థిక అంశాలు, తడిసి మోపెడై, రాష్ట్ర సహకార బ్యాంక్ కూడా బలహీనపడుతుంది.

జిల్లా బ్యాంక్‌లు రాష్ట్ర బ్యాంక్‌లో విలీనము అయితే ప్రాథమిక సంఘాలు, రాష్ట్ర సహకార బ్యాంక్ సభ్యులు మారుతారు. కాని సంఘాల చొరవ సన్నగిల్లుతుంది. రాష్ట్ర సహకార బ్యాంకు ప్రాథమిక సంఘాలను చురుకుతనము చేయడము, వాటి సమర్థ నిర్వహణను పర్యవేక్షించడము సాధ్యము కాదు. Online Computerisation పర్యవేక్షణ సమస్యను పరిష్కరిస్తుందని కొందరి వాదన. కాని అది పూర్తిగా సరియైనది కాదు. ఆ మాసములో జరిగిన వ్యాపార లావాదేవీలను చూడగలుగుతారు. తప్పుడు transaction ను గుర్తించి, సరిచేయుమని కోరతారు. అంతేకాని సంఘపాలకవర్గాన్ని కాని ఉద్యోగ వర్గాన్ని కాని సమర్థవంతంగా నిర్వహణకు మోటివేట్ చేయలేరు.

సహకార విధానానికి మూల అంశమైన ప్రజాతంత్ర నిర్వహణ బలహీనపడుతుంది. క్రమంగా బ్యురోక్రసీ ఆదిపత్యవ వహిస్తుంది.

ప్రైవేట్ ఆర్థిక సంస్థలు, ప్రైవేట్ లోకల్ ఏరియా బ్యాంక్‌లు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రావడానికి మార్గము సుగమము అవుతుంది.

**జిల్లా సహకార బ్యాంక్‌ల పటిష్టతకు తీసుకోవలసిన చర్యలు:**

1. NPA ఆర్థిక అంశాల పరిష్కారానికి, వాణిజ్య బ్యాంకులకు, ప్రైవేట్ బ్యాంక్‌లకు యిచ్చిన మాదిరిగా ఆర్థిక చేయూతను DCCB మరియు SCB లకు ఇవ్వవలసిన ఆవశ్యకతను సూచించడము.
2. రాష్ట్ర ప్రభుత్వము, జిల్లా బ్యాంకుల రుణం పొందే సామర్థ్యము పెంచడానికి ప్రతి బ్యాంక్‌కు కనీసంగా రూ. 20 కోట్లు షేర్ కాపిటల్ అసిస్టెంట్‌గా ఇవ్వాలని సూచించడము.
3. ప్రభుత్వము తన డిపార్ట్‌మెంట్ ఖాతాలను జిల్లా సహకార బ్యాంకులలో నిర్వహించడము.
4. వ్యవసాయ పరపతేతర రుణాలు బహుముఖంగా ఇవ్వడము.

తమరి నాయకత్వము లోని ఈ కమిటీ పై అన్ని అంశాలను కూలంకశముగా పరిశీలించి, సానుకూల చర్యలకు సూచిస్తుందని పూర్తిగా నమ్ముతున్నాము.

ధన్యవాదములతో.

తమరి విదేయుడు

(సంభారపు భూమయ్య)

డైరెక్టర్